## బాలకార్మికుడికి విముక్తి-యజమానిపై కేసు నమోదు

**న్యాల్‌కల్, జూలై 16, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఓ మొబైల్ దుకాణంలో పని చేస్తున్న బాలకార్మికుడికి మంగళవారం పోలీసులు విముక్తి కల్పించారు. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు కథనం ప్రకారం... జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ (జిల్లా బాలల పరిరక్షణ విభాగం) ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా మంగళవారం ఎస్ఐ ఎ శ్రీనివాస్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కె జంగయ్య, రాథోడ్ గులాబ్‌సింగ్, పి రంగయ్య, కెమాణెయ్య, స్కోప్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ బృందంతో కలిసి న్యాల్‌కల్‌ను సందర్శించగా మండలంలోని చీకుర్తి గ్రామానికి చెందిన జి రాజురెడ్డి (31) మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని బైపాస్ రోడ్డులో ఫర్‌ఫెక్ట్ మొబైల్ పేరుతో దుకాణాన్ని పరిశీలించగా దుకాణంలో మైనర్ బాలుడు పని చేస్తున్నట్లు గుర్తించారన్నారు.

దుకాణంలో పని చేస్తున్న బాలకార్మికుడు గాజుల మొహమ్మద్ రసూల్ (14)గా గుర్తించామన్నారు. దుకాణ యజమానిపై తగు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము నాయుడు పేర్కొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## ఉద్యోగులకు 40 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ప్రకటించాలి

### టిఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐరేని రవీందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 16, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి 5 సంవత్సరాలకు న్యాయబద్ధంగా రావాల్సిన పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని టీఆర్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఉద్యోగులకు మంచి ఫిట్‌మెంట్ తో పీఆర్‌సీ ప్రకటిస్తామన్న హామీని నెరవేర్చుకోవాలని గుర్తు చేశారు.

ఉద్యోగులంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో ఒక్కతాటిపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై గట్టి నమ్మకంతో గెలిపించుకున్నారని తెలియజేశారు. జూలై 2022 నుండి ఉద్యోగులకు ప్రకటించాల్సిన పీఆర్‌సీ 2 సంవత్సరాలు ఆలస్యమైందని, కావున ఇంకా జాప్యం చేయకుండా ఈ ప్రభుత్వం 40 శాతం ఫిటిమెంట్‌తో పీఆర్‌సీ ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు.



స్పీకర్ ప్రసాద్‌కు వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తున్న కాంగ్రెస్

### -స్పీకర్‌కు వినతిపత్రం అందచేసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొటోకాల్‌ను ఉల్లంఘిస్తోందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బిఆర్‌ఎస్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు మంగళవారం వినతిపత్రం అందచేశారు. నియోజకవర్గంలోని అర్హులైనవారికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడు మాసాలుగా జాప్యం చేస్తూ వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 9 వందలకు పైగా చెక్కులు గడువు తేదీలు ముగిసిపోయి చెక్కులు పనికి రాకుండా పోయాయని విచారం వ్యక్తం చేశారు. చెక్కుల విషయాన్ని జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులందరికి వెంటనే చెక్కులు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మానిక్‌రావు స్పీకర్‌కు వినతి చేశారు.

### ముస్లింలకు మోహర్రం పండుగ శుభాకాంక్షలు : కలెక్టర్

**మెదక్ అర్బన్, జూలై 16 ప్రభాతవార్త:** ముస్లింలకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ మోహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మొహర్రం పండుగ త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహర్రం పండుగ ప్రత్యేకత అని అన్నారు. మానవ జాతి త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తుచేసుకోవటమే పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు.

## డిజిపిని కలిసిన సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



డిజిపి జితేందర్‌ను కలిసి పూలమొక్కను అందిస్తున్న సిపి అనురాధ

రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జితేందర్‌ను హైదారాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో మంగళవారం సీపీ డా॥అనురాధ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. అలాగే మల్టీజోన్-1 ఐజిపిగా బాధ్యతలు స్వీకరించి ఎస్.చంద్రశేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిపి పూలమొక్కను అందించారు. అలాగే లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ మురళీధర్ భగవత్‌ను హైదారాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, శాంతి భద్రతలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

### 24న జోగిపేట మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ వేలంపాట

**జోగిపేట, జూలై 16,ప్రభాతవార్త:** ఈనెల 24న అందోలు-జోగిపేట మున్సిపాలిటీకి సంబంధించి జోగిపేటలోని గాంధీపార్కు వద్ద గల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వేలంపాట నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో మొత్తం 12 షాపులు ఉండగా, ఒక్కో షాపునకు మున్సిపాలిటీ నెలసరి కనీస అద్దె పదివేలుగా నిర్ణయించిందని, వీటికోసం వేలంపాటలో పాల్గొనదలిచే వారు లక్ష రూపాయల ధరావత్తు చెల్లించాలని, మూడు సంవత్సరాల కాలానికి ఈ వేలంపాట వర్తిస్తుందన్నారు. అలాగే మున్సిపాలిటీకి సంబంధించిన తైబజార్, మేకలసంతలకు కూడా అదేరోజు వేలంపాట నిర్వహిస్తామని, వీటిలో తైబజార్‌కు లక్ష రూపాయలు, మేకలసంతకు యాభై వేలు ధరావత్తు చెల్లించాలని తెలిపారు. ఈనెల 20తేదీవరకు వేలంపాటలో పాల్గొనదలచినవారు తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

### వానా కాలం పంటపై రైతులకు అవగాహన అవసరం : జిల్లా వ్యవసాయాధికారి

**నర్సాపూర్ జూలై 16. ప్రభాతవార్త :** వానాకలం పంటలపై రైతులకు పూర్తి అవగాహన అవసరమని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమంలో బాగంగా వానాకాలం పంటలలో ఎరువుల యాజమాన్యం పై శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ మాట్లాడుతూ ఎఫ్‌పిఓ రైతుల ఉత్పత్తి సంస్థ మెంబర్‌లు వారి నిర్వహణలో నియమాలు పాటించాలన్నారు. ఈమేరకు వారు పాటించాల్సిన నియమ నిభంధనలు గురించి దిశానిర్ధేశం చేశారు. అనంతరం నాబార్డు, కెవికే అధికారులు పాల్గొని వారి ద్వార ఎఫ్‌పిఓలు చేపట్టగల కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. అంతేగాక ఈ రైతు నేస్తం కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పాల్గొని రైతులతో చర్చించడం జరిగిన అనంతరం రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు విన్సెంట్, వినయ్, విజయ్, నిర్మల, వ్యవసాయ అధికారులు దీపిక, శ్రీనివాస్, రాజశేఖర్, ఏఈవోలు చంద్రవేణి, తేజస్విని, రుతు, దుర్గా ప్రసాద్, హరిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు వానాకాలం పంటలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ప్రశాంతంగా మొహర్రం ముగిసేలా చూడాలి

**ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే ప్రసంగాలు నిషేధం**
**సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు**
**మెదక్ జిల్లా ఎస్‌పి ఉదయ్ కుమార్‌రెడ్డి**

**మెదక్ అర్బన్, జూలై 16 ప్రభాతవార్త:**

మొహర్రం సందర్భంగా జిల్లా పోలీసులు ఇప్పటికే నిర్వాహకులు, కమిటీలతో శాంతి, మత సామరస్యం కోసం సమావేశాలు నిర్వహించామని, మొహర్రం నిర్వాహకులు, కమిటీలు కచ్చితంగా పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు ప్రధానకార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొహర్రం ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు సిబ్బంది కృషిచేయాలని, ఇందుకు మొహర్రం నిర్వాహకులు, కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఎవరికి కేటాయించిన స్థానాలలో వారే విధులు నిర్వర్తించాలని, ఉన్నతాధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. బందోబస్తు సమయంలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సెక్టార్ వైజ్‌గా తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులను నిర్వర్తించాలన్నారు. పీర్ల ఊరేగింపు సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఊరేగింపు జరుగుతున్న సందర్భంలో ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి ఒక్కరిపై దృష్టి సారించాలన్నారు. అలాగే ముందుగా నిర్ణయించిన రోడ్ మ్యాప్‌కు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని, ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు, కార్యకలాపాలు ఖచ్చితంగా నిషేధమని, ఎవరైనా ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే తప్పుడు పోస్టులు పెట్టవద్దని, అలా కాదని ఎవరైనా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతనం గమనిస్తారని, అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని తప్పుడు విద్వేషకర పోస్టులు చేసినా, షేర్ చేసినా వారి సమాచారాన్ని పోలీస్ వారి ఐటీ సెల్ నెం. 8712657960 తెలియజేయాలని, అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అన్నింటికంటే మించి ఊరేగింపును బయటకు తీసుకురావడానికి పోలీసులు నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

### -జిల్లా న్యాయమూర్తి రమేష్

**సంగారెడ్డి టౌన్, జూలై 16, ప్రభాతవార్త:**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవాని చంద్ర సూచనల మేరకు మంగళవారం పట్టణంలోని శ్రీతేజ జూనియర్ కళాశాల, తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలల విద్యార్థులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బబి రమేష్ ఆధ్వర్యంలో న్యాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి బి రమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధిత చట్టాలపై అవగాహన కల్పిం చారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను ఆర్జిస్తే భవిష్యత్తు బంగారు మయం కావడం తథ్యమన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, సంగారెడ్డిలోని న్యాయ సహాయం కోరకు న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంను సంప్రదించాలన్నారు.

### గురుకుల పాఠశాల తనిఖీ...

పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను న్యాయమూర్తి బి రమేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి బాధ్యులకు పలు సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీ తేజ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గోళ్లపల్లి వీరాచారి

**హుస్నాబాద్ రూరల్, జూలై 16, ప్రభాతవార్త :**

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు గోళ్లపల్లి వీరాచారిని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి హైదారాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేయాలని సూచించినట్లు వీరాచారి తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాషాయపు జెండాను ఎగరవేయాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం గోళ్లపల్లి వీరాచారి మాట్లాడుతూ బూత్ అధ్యక్షుని నుంచి మండల అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రైతు సమస్యలపై పోరాటం చేయడంతో పాటు పార్టీని మరింత పటిష్టం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నతపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన పదవి రావడానికి సహకరించిన కే ంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డికి, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డికి, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడి నుంచి నియామకం పత్రాన్ని అందుకుంటున్న గోళ్లపల్లి వీరాచారి



సమావేశంలో మాట్లాడుతున్న బిసి నాయకులు

## రాష్ట్రంలో బిసి కులగణన చేపట్టి ఆదుకోవాలి

**కోహెడ, జూలై 16, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి బీసీలను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం బిఎస్పీ, బిసి, మైనార్టీ నాయకులు మండల పరిధిలోని బస్వాపూర్‌లో బీసీ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల, రాజకీయ పార్టీల ప్రతినిధులు పచ్చిమట్ల రవీందర్‌గౌడ్, దెబ్బెట యాదయ్య, ఎనుగందుల శంకర్, రెహమాన్, సత్తయ్య తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రకటించాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ పంచాయతీ, మున్సిపాలిటీలలో 19 శాతం అమలు చేసి బీసీలకు అన్యాయం చేశారని తెలిపారు. బీసీ కులగణనచేస్తే రాష్ట్రబడ్జెట్‌లో బీసీ జనాభా ఆధారంగా 134 కులాలకు ఆర్థిక సమానత్వం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఏ రకంగా సబ్ ప్లాన్‌చట్టాలు ఉన్నాయో బీసీలకు సబ్ ప్లాన్ చట్టం చేసే అవకాశం ఉంటుందన్నారు. నిరుద్యోగ శాతంతో పాటు కులవృత్తులు తెలుస్తాయ న్నారు. కర్ణాటక రాష్ట్రంలో 2015, బీహార్‌లో 2023లో బీసీ కులగణన చేశారని వివరించారు. ఎపిలో కులగణన చేసిందన్నారు. తెలంగాణలోనూ బీసీ కులగణన చేపట్టాలన్నారు. బకాయి ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో మొక్కు చెల్లించుకున్న ఎంపి

**గజ్వేల్, జూలై 16 (ప్రభాతవార్త):**

ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపిగా మాధవనేని రఘునందన్‌రావు గెలుపొందితే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి పాదయాత్రగా వస్తానని బిజెవైఎం రాష్ట్ర నాయకుడు సంతోష్‌గౌడ్ మొక్కుకోగా ఈ నెల 7వ తేదీన పాదయాత్రగా విజయవాడకు బయల్దేరాడు. మంగళవారం విజయవాడకు సంతోష్‌గౌడ్ చేరుకోగా ఈ విషయం తెలుసుకున్న ఎంపి రఘునందన్‌రావు బిజెపి గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులతో కలిసి విజయవాడకు చేరుకొని సంతోష్‌గౌడ్‌తో కలిసి మొక్కు చెల్లించుకున్నారు. ఆయన వెంట బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, వివిధ మండలాల అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, మనోహర్‌యాదవ్, దాసరి ఐలయ్యయాదవ్, మన్నె శ్రీనివాస్ ముదిరాజ్, అనుముల సంపత్‌రెడ్డి, బిజెపి ప్రధానకార్యదర్శి సదానంద్‌గౌడ్ ఉన్నారు.



కనకదుర్గమ్మకు మొక్కు చెల్లించుకున్న ఎంపి రఘునందన్‌రావు, బిజెపి నేతలు

## మంత్రుల వద్దకు 'ములుగు' పంచాయితీ..!

◆ 'అధ్యక్ష' ఎన్నికపైనే పార్టీలో రగడ ◆ గ్రూపు రాజకీయాలతో పార్టీ కేడర్ సతమతం

**ములుగు, జూలై 15 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ బలోపేతం కోసం ఎంతగానో కృషిచేసిన కార్యకర్తలు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూపు రాజకీయాలతో సతమతమవుతున్నారు. ములుగు మండలంలోని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు గ్రూపులుగా విడిపోయి మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి వర్గం ఒక గ్రూపుగా, బండారు శ్రీకాంత్‌రావు వర్గం మరో గ్రూపుగా ఏర్పడ్డాయి. ఈ రెండు గ్రూపుల వారు ఒకరికి ఒకరు సంబంధం లేకుండా పార్టీ కార్యకలాపాలు నిర్వహించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ కోసం పనిచేసిన మండల పార్టీ అధ్యక్షున్ని పక్కకు జరిపి కార్యకర్తల సమావేశం నిర్వహించకుండా, వారి సలహాలు, సూచనలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయంతో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నూతన అధ్యక్షున్ని రాత్రికి రాత్రే నియమించినట్లు బండారు శ్రీకాంత్‌రావు వర్గం ఆరోపిస్తుంది. దీంతో పార్టీ అధ్యక్షున్ని నేను అంటే నేను అని రెండు గ్రూపుల నాయకులు మాటలతో యుద్ధం చేసుకుంటూ ఒకరిపై ఒకరు దాడులకు సైతం సిద్ధమంటూ మండల పార్టీ అధ్యక్షుని పదవిపై రచ్చ జరుగుతుండడంతో పార్టీ శ్రేణులు నిరుత్సాహపడుతున్నారు. ఇంతకు మండల పార్టీ అధ్యక్షుడు ఎవరా అని కార్యకర్తలే తేల్చుకోలేకపోతున్నారు. వీరి గొడవ జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖల వద్దకు చేరినా ఫలితం లేకుండాపోయింది. గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం జరగడం తప్ప లాభం లేదని కార్యకర్తలు అంటున్నారు. ఇప్పటికైనా అధిష్టానం చొరవ తీసుకొని ఇరు వర్గాలతో మాట్లాడి గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి పార్టీ బలోపేతం అయ్యేవిధంగా కృషి చేయాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. ఈ గ్రూపు రాజకీయాలను చూస్తుంటే రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవుల విషయంలో ఏ గ్రూపు నాయకులకు న్యాయం జరుగుతుందో చూడాల్సిందే. అధికార పార్టీలోకి ఇతర పార్టీల నుండి వలస వచ్చే నాయకులు సైతం ఈ గ్రూపు రాజకీయాలు చూసి వెనక్కి తగ్గుతున్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా ఈ గ్రూపు రాజకీయాల ప్రభావం పార్టీకి నష్టం కలిగించేలా ఉందని కార్యకర్తలు అంటున్నారు.



## తండ్రిని చంపిన తనయుడు

**కంగ్టి, జూలై 16 ప్రభాతవార్త :** కన్న తండ్రినే చంపేసి కసాయిగా మారిన సంఘటన కంగ్టి మండలం చౌకన్‌పల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... చౌకన్‌పల్లి గ్రామానికిచెందిన ఎం.మారుతి(65)ని కుమారుడు నర్సప్ప (20) హతమర్చాడు. కుమారుడు జూదానికి, మద్యానికి బానిసై చెడు అలవాట్లకు బానిసయ్యడు. మద్యం మత్తులో తండ్రి మారుతిని కుమారుడు గొడ్డలితో నరికి చంపివేశాడని గ్రామస్థులు తెలిపారని సిఐ పేర్కొన్నారు. మారుతిని నారాయణఖేడ్ ఏరియ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషయమించగా నారాయణఖేడ్ డాక్టర్లు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రేఫర్ చేశారు. సంగారెడ్డి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో జోగిపేట దగ్గర మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. తల్లి చంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, తెలిపారు.

## కారు ఢీకొని మహిళ దుర్మరణం

**కోహెడ, జూలై 16, ప్రభాతవార్త :** ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శనిగరం శివారులో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం బెజ్జంకి మండలం రేగుపల్లికి చెందిన కొమ్మర లక్ష్మీ(64) అనే మహిళ చిగురుమామిడి నుంచి ఆటోలో రేగులాపల్లి గ్రామానికి వస్తున్న క్రమంలో కరీంనగర్ నుంచి హైదారాబాద్ వెళ్తున్న కారు అతివేగంతో ఆటో వెనక నుంచి ఢీకొనడంతో ఆటో బోర్లపడి అందులో ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు గాయాలైనాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### రూ.16వేల విలువైన గుట్కా ప్యాకెట్ల పట్టివేత

**మర్కుక్, జూలై 16 (ప్రభాతవార్త):**



కర్కపట్లలో పట్టుకున్న గుట్కా ప్యాకెట్లను చూపుతున్న పోలీసులు

ప్రభుత్వంనిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లను సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, మర్కుక్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. మర్కుక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్కపట్ల గ్రామంలో మోహన్‌లాల్, కుమావత్ మహేందర్ ఇద్దరు కిరాణా షాపుల్లో వివిధ రకాల గుట్కాలు అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, మర్కుక్ పోలీసులు మంగళవారం వెళ్ళి తనిఖీ చేయగా రూ. 16వేల విలువైన గుట్కా ప్యాకెట్లు లభించగా వాటిని సీజ్ చేసి ఇరువురిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్, చట్టవ్యతిరేక కార్యక్రమాలపై, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ అధికారులకు 8712667445, 8712667446, 8712667447 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

### రేషన్ బియ్యం తరలిస్తున్న లారీలు పట్టివేత



పట్టుబడిన రేషన్ బియ్యం లారీలు

**నిజాంపేట (ఖేడ్), జూలై 16 ప్రభాతవార్త:** మండల కేంద్రం 161 జతీయ రహదారిపై పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మహారాష్ట్రకు చెందిన రెండు లారీల్లో అక్రమంగా తరలిస్తున్న 55 టన్నుల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న రెండు లారీల బియ్యాన్ని నారాయణఖేడ్ సివిల్ సప్లై గోదాంలో నిలువ చేశారు. అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి

**హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట, జూలై 16,ప్రభాతవార్త**

అక్కన్నపేట మండలం బోదరవాగుతండ గ్రామానికి చెందిన గుగులోతు రూప్‌సింగ్‌కు చెందిన పాగిగేదె ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మరణించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం బోదరవాగుతండకు చెందిన రూప్‌సింగ్ పాడిగేదెతో జీవనభృతి చెందిన దశలో తండలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తు లేకుండా నిర్మించి అక్కడ విద్యుత్‌తీగలు ప్రమాదకరంగా నేలకుతాకేలా వేలాడుతుండటంతో ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. ప్రమాదానికిగురై మృత్యువాత చెందింది. దీంతో దిక్కుతోచని రైతు విషాదంతో లబోదిబోమని రోదిస్తున్నాడు. పేదరైతు విషయంలో ప్రభుత్వం ఆర్థికసాయమందించి ఆదుకోవాలని రూప్‌సింగ్ కుటుంబం వేడుకంటోంది.



బోదరవాగు తండలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మృతిచెందిన పాడిగేదె



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి

**సిద్ధిపేట అర్బన్, జూలై 16, ప్రభాతవార్త:** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్న రాణి, కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవిబుచ్చిరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలను స్వయంగా కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చెత్త,చెదారాన్ని మురికికాల్వల్లో వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. ప్రస్తుత వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటిని నిల్వ ఉంచుకోరాదన్నారు. నీటిని నిల్వ చేసే దోమలు వృద్ధి చెందుతాయన్నారు. దోమల ద్వారా టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సోకుతాయని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆమె వెంట మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ముత్యాల బుచ్చిరెడ్డి ఉన్నారు.

## 18న సిపిఐ జనరల్ బాడీ సమావేశం



మాట్లాడుతున్న శివలింగు కృష్ణ

**గజ్వేల్, జూలై 16 (ప్రభాతవార్త):** గజ్వేల్ నియోజకవర్గ సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని ఈనెల 18న గజ్వేల్‌లోని ప్రజ్ఞా గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జనరల్ బాడీ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు ప్రకాశం, జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి మంద పవన్, ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్ తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మొక్కల పెంపకం పర్యావరణానికి రక్షణ కవచం

### -మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, జూలై 16 (ప్రభాతవార్త):** మొక్కల పెంపకం పర్యావరణానికి రక్షణ కవచం అని, మానవాళి మనుగడకు ప్రాణవాయువునందిస్తుందని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరు తీసుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వన మహోత్సవం సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవ వైవిద్య సమతుల్యతకు పచ్చదనం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జీవ వైవిద్యంతో ఆరోగ్య పరిరక్షణ సాధ్యపడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వన మహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు తెలిపారు. 20 వార్డుల్లో మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకోగా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. అంతరించిపోతున్న వన సంపదను కాపాడడమే మన లక్ష్యమని, అందుకే మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ నర్సయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, గోపాల్‌రెడ్డి, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, రజితగౌడ్, బొగ్గుల చందు, అత్తెల్లి శ్రీనివాస్‌గుప్త, రహీం, సీఓ సరిత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, సమీర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



కాంగ్రెస్ పార్టీలో చేరిన నరేష్‌కు కండువా కప్పుతున్న నర్సారెడ్డి

**గజ్వేల్, జూలై 16 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే పనిచేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్‌కు చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కదుల్ల నరేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. గత ప్రభుత్వాలపై ప్రజలకు నమ్మకం పోయి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తుందన్నారు. కొద్ది రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్న ఘనత సిఎం రేవంత్‌రెడ్డిదే అన్నారు. రైతుల సంక్షేమం కోసం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు కొనమైన కన్నాయాదవ్, సమీర్, భద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆశాడి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సిఐ

**మర్కుక్, జూలై 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాండురంగ ఆశ్రమంలో నాలుగు రోజులుగా ఆశాడి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ఆశ్రమం వద్ద జరిగే జాతర ఏర్పాట్లను గజ్వేల్ సిఐ మహేందర్‌రెడ్డి స్థానిక ఎస్ఐ మధుకర్‌రెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్‌రెడ్డి ఆశ్రమ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. జాతర ఉత్సవానికి వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు తరలిరానుండగా వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మనిషి రూపంలోనే ఉన్న భగవంతుడు

### సినీ నటుడు సుమన్



మాట్లాడుతున్న సినీ నటుడు సుమన్

**కొండపాక, జూలై 15, ప్రభాతవార్త:** సమాజ హితం కోసం పాటుపడుతున్న శ్రీ సత్యసాయి లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు. మంగళవారం కొండపాక శివారులోని శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా కళాశాలలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భగవంతుడు ఎక్కడో లేడు మనిషి రూపంలోనే ఉన్నడని. సమాజానికి శ్రీ సద్గురు శ్రీ మధుసూదన సాయి చేస్తున్న సేవలు అమోఘమైనవని అన్నారు. సమాజంలో నైతిక విలువలతో కూడిన ఉచిత విద్యను అందిస్తు విలువలను కాపాడుతున్న ఆయన సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని ఆయన సూచించారు. ఇక్కడ 5 సంవత్సరాల క్రితం మహిళా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం, నేడు అది యూనివర్సిటీ స్థాయికి చేరుకోవడం ఎంతో విషయమని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా విద్యార్థినిలకు ఉచితంగా విద్యతోపాటు వసతి కల్పించడం నిరుపేదలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చేస్తున్న ప్రయత్నం అభినందనీయం అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సంస్థలకు ఆర్థిక చేయూత నివ్వాలని కోరారు. మధుసూదన సాయి నిర్వహణలో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో 28 క్యాంపస్‌లు ఏర్పాటు చేసి, 6 వేల మంది విద్యార్థులకు, విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా మెడికల్ కళాశాలను నిర్వహించడం ఆయనకు మాత్రమే సాధ్యమవుతుందన్నారు. అంతకు ముందు కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఎమ్మెస్సీ మేథమేటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన దివ్య భారతిని సుమన్ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల చైర్మన్ పూర్ణిమ, సెక్రటరీ శంకర్ శాలువాతో ఘనంగా సుమన్‌ను సన్మానించి, మెమెంటోను అందించారు. కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కో ఆర్డినేటర్ సునయన, డిప్యూటీ డైరెక్టర్ రేష్మకుంచల్, మానస, అధ్యాపక సిబ్బంది, ఇంటర్న్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు, భక్తి గీతాలు చూపరులను ఎంతో అలరించాయి.



మాట్లాడుతున్న డిఎస్‌పి పుష్పన్‌కమాన్

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉందాం : డిఎస్‌పి

**చౌటకూరు, జూలై 16, ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని డిఎస్‌పి పుష్పన్‌కమాన్ అన్నారు. మంగళవారం మండలంలోని సుల్తాన్‌పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలతో కలిగే అనర్థాలపై తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ యువత చదువుకోవల్సిన సయంలో మత్తుకు అలవాటు పడితే ఆరోగ్యం దెబ్బ తినడంతోపాటు భవిష్యత్తు బూడిదలో పోసిన పన్నీరు కావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో డిఎస్‌పి పుష్పన్ కుమాన్, సంగారెడ్డి డిఎస్‌పి అనిల్‌కుమార్, సత్తయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి నరసింహ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వై రాగవేంద్రరావు, మెకానికల్ విభాగాధిపతి ఆచార్య ప్రసన్న లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో అమ్మమాట...అంగన్‌వాడి బడిబాట



చిన్నారులు, తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మమాట...అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని రామాయంపేట మున్సిపాలిటీ 4వ వార్డు పరిధిలోని బిసి కాలనీలో మంగళవారం ప్రారంభించారు. బిసి కాలనీ 10వ అంగన్వాడి సెంటర్‌లో అంగన్‌వాడి టీచర్ నవాత్ స్వర్ణలత ఆధ్వర్యంలో చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కార్యక్రమ బ్యానర్‌తో అదే వీధిలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు సూచించారు. అంగన్‌వాడి కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా, అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ హెల్పర్, మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : ఎంపిడివో



మొక్కలు నాటుతున్న ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు

**కొల్చారం, జూలై 16 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, కొంగోడ్, నాయిని జలాల్‌పూర్ గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. పర్యవరణం బాగుంటేనే మనం బాగుంటామని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎపీవో మహిపాల్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు మౌనిక, సౌజన్య, ఫీల్డ్ అసిస్టెంట్‌లు నాయిని సత్యనారాయణ, యాదుల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూనిర్వాసితుల దీక్షలు

**నర్సాపూర్ జూలై 16, ప్రభాతవార్త :** కొండ పోచమ్మ కాలువ మాకోద్దు. సెమీ అర్బన్ ముద్దు అంటు నర్సాపూర్ అంబెద్కర్ చౌరస్తాలో రిలే నిరహారా దీక్ష చేస్తున్న భూనిర్వాసిత రైతులు పెద్ద ఎత్తున నినాదాలుచేశారు. ఈ మేరకు కొండ పోచమ్మ కాలువకు మా భూములు పోతున్నాయని మాకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు నిర్వహిసుత్తున్న రిలే నిరహార దీక్ష కార్యక్రమం మంగళవారం కు 5 వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించడం లేదని రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. అయితే తమకు న్యాయం చేసేంత వరకు ఈ దీక్షలను విరమించేది లేదని రిలే నిరహార దీక్ష లో భూనిర్వాసిత రైతులు అన్నారు. ఈ రోజు దీక్షలో చిన్నచింతకుంట. జగ్యా తండాకు చెందిన రైతులు మహేశ్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, బండారి శివ, మల్లయ్య,మ్యాదరి ఆంజనేయులు మ్యాదరి రమేశ్, ప్యాట సత్యాగౌడ్ తదితరులుపాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న కొండ పోచమ్మ కాలువలో భూములు కోల్పోతున్న రైతులు



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్

## పిల్లలను అంగన్‌వాడి కేంద్రానికి పంపించాలి

### మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్ జూలై 16. ప్రభాతవార్త :** తల్లిదండ్రులు పిల్లలను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మ మాట అంగన్‌వాడి బాట అనే కార్యక్రమంలో బాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ ర్యాలీ నర్సాపూర్‌పట్టణంలోని వార్డుల గుండా సాగింది ఈ సందర్భంగా మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ అన్నిఅంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన విధ్య అందించాలన్నారు. తల్లిదండ్రులు 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాల్లో చేరిన పిల్లలకు ఆట పాటలతో మంచి విద్యాబోధన చేయడం జరుగుతుందని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ మేనేజర్ మధుసూధన్, కౌన్సిలర్‌లు పంబళ్ళ రాంచందర్, సంగసాని సురేశ్, ఎరుకలి యాదగిరి, నాయకులు పంబళ్ళ బిక్షపతి, ఆంజనేయులుగౌడ్,శ్రీశైలంయాదవ్, ఎద్దు మల్లేష్‌యాదవ్, అంగప్‌వాడి సూసర్ వేజర్ సరళకుమారి, టీచర్లు అన్నపూర్ణ, అనురాధా, మున్సిఫల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సిసి రోడ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులోగల ప్రభత్వ పాఠశాల వద్ద నిర్మిస్తున్న సిసి రోడ్ల పనులను మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఈ సిసి రోడ్డు పనులను నాణ్యతగా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తో పాటు వార్డు కౌన్సిలర్ ఎరుకలి యాదగిరి, సబ్‌ఇంజనీర్ భూపాల్, వార్డు ఆఫిసర్ పరుశురాంరెడ్డి, కాలనీ వాసులు నాగరాజ్, దుర్గేశ్, అనిల్ మున్సిఫల్‌సిబ్బంది తదితరులున్నారు.

## లైన్స్‌క్లబ్ ఆఫ్ స్నేహబంధు నూతన కార్యవర్గం

**నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త :** నర్సాపూర్ లైన్స్‌క్లబ్ అఫ్ స్నేహ బంధు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ టి.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నర్సాపూర్ లైన్స్‌క్లబ్ అప్ స్నేహబందు నూతన కార్యవర్గాన్ని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ టి. రామకృష్ణారెడ్డి, పిడిటి హెచ్ నర్సింహ్మారెడ్డి, పిఆర్‌ఓ లయన్ ఎం రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో 2024..25 సంవత్సరానికి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా మంద జైపాల్ లు ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా కొండా శ్రీకాంత్ ను, కోశాధికారిగా సోమని మాణిక్యంగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ నూతన కమిటీ అధ్వర్యంలోమరిన్నిప్రజాసేవా కార్యక్రమాలు చేపడతారన్నా ఆశాబావం ఆయన వ్యక్తం చేశారు. అనంతరం లైన్స్‌క్లబ్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యలు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలను ఇంక ముందుకు తీసుకెళ్ళడానికి కృషి చేస్తామన్నారు. అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయడానికి తమ శాయశక్తులుగా చేస్తామని వారు తెలిపారు.

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**న్యాల్‌కల్, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని చాల్కి గ్రామ చౌరస్తాలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రము నాయుడు పేర్కొన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు చౌరస్తాలోని వాహనంలో (కెఎ 38-7836)ను తనిఖీ చేయగా 36 ప్లాస్టిక్ సంచుల్లో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యంను గుర్తించి సీజ్ చేశారన్నారు. సీజ్ చేసిన రేషన్ బియ్యంను కోహీర్ మండలం దిగ్వాల్ గ్రామంలోని ఎంఎంసి గోదామ్‌కు తరలించామన్నారు. కర్ణాటకలోని బీదర్ పట్టణ శివారులోని తజలాపూర్ గ్రామానికి చెందిన సునీల్‌కుమార్ (27) అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు.

### వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త :** వర్షాకాలం సమీపించి నందున సీజనల్ వ్యాధులు వచ్చె ప్రమామున్నందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్‌లతో, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్‌వ్యాధులు వ్యాపిస్తుంటాయని ఈ వ్యాధుల పట్ల ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధులతో వచ్చె రోగులకు సరైన చికిత్సలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా. డయేరియా వంటి తదితర వ్యాధులు వచ్చె ప్రమాదమున్నందన రోగులు ఆసుపత్రికి వస్తుంటారని తెలిపారు. ఈ మేరకు వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రసవాల కోసం వచ్చె మహిళలకు, ఇతర కారణాల వచ్చె రోగులకు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. ఈ ఆసుపత్రిలో మందుల కోరత లేదని అందరికి మంచి వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పావని, ఆర్‌ఎంఓ డాక్టర్ రాజేశ్, డాక్టర్లు వంశీ, వీణ, మిర్జా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ

**నర్సాపూర్, జూలై 16, ప్రభాతవార్త :** అమ్మ మాట అంగన్‌వాడి బాట అనె కార్యక్రమంలో బాగంగా మంగళవారం నర్సాపూర్ పట్టణంలో అంగన్‌వాడి టీచర్ల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2 వ వార్డు కౌన్సిలర్ లత రమేశ్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ నర్సాపూర్ పట్టణ వీదులగుండా సాగింది. ఈసందర్భంగా 2వ వార్డు కౌన్సిలర్ లత రమేశ్‌యాదవ్ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు మీ సమీపంలో నున్న అంగన్‌వాడి కేంద్రానికి పిల్లలను పంపించాలన్నారు. ఈ కేంద్రంలో చదివితే చిన్నప్పటి నుంచే చదవు పై శ్రద్ధ కలుగుతుందని అన్నారు. ఈమేరకు మీ పల్లలను తప్పకుండా అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లత రమేశ్‌యాదవ్ తో పాటు అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్‌ను సన్మానిస్తున్న ఎంపి సురేశ్‌శెట్కార్

## హ్యూమన్ రైట్స్ చైర్మన్‌ను సన్మానించిన ఎంపి

**నాగల్‌గిద్ద, జూలై 16, ప్రభాతవార్త:** నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్‌గా ఎన్నికైన మండంలోని ఏస్గి గ్రామానికి అబ్దుల్ రహీమ్‌ను ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ మంగళవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ ప్రజల హక్కుల పరిరక్షణకు, రాజ్యాంగ పరిరక్షణకు నిరతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవ సమతి రాష్ట్ర కమిటి సభ్యులు తయ్యబ్ ఉన్నారు.

## నాగల్‌గిద్ద ఎస్‌ఐకు సన్మానం



ఎస్‌ఐని సన్మానిస్తున్న అంబేద్కర్ పూలు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు

**నాగల్‌గిద్ద, జూలై 16, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణాలో ఎస్‌ఐగా బాధ్యతలు స్వీకరించిన బబి సాయిలును మంగళవారం అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుఉ అబ్దుల్ రహీం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ నర్సింలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ చిస్తి, నారాయణఖేడ్ మండల అధ్యక్షులు అఖిల్, నాగల్‌గిద్ద మండల అధ్యక్షులు గణేష్, మనూర్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ ఉన్నారు.

## ఘనంగా మొహరం పండగ

**ఝరాసంగం, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం మొహరం పండగను ప్రజలు ఆనందోత్సవాలతో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా పండగలో పాల్గొని పీర్లను దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## నల్లపోచమ్మ ఆదాయం రూ. 12 లక్షలు



నల్లపోచమ్మ ఆలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**మనూర్, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని బోరంగ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి 12 లక్షల 30 రూపాయలు సమర్పించుకున్నట్లు ఆలయ ఈఓ విభూతి శిరుద్రప్ప, జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషర్ శివరాజ్ తెలిపారు. ఆలయ హుండీని పోలీసు నిఘా నీడలో లెక్చించారు. కార్యక్రమంలో ఎస్ఐ చల్లా రాజేశ్వర్, అధికారులు శివానంద్, భుజంగం, ఎఎస్ఐ తులజీరామ్, రెవిన్యూ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ తిరుమల నర్సింహారెడ్డి, ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దు స్వామి,నాగయ్య స్వామి, ప్రవీణ్‌కుమార్ స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి

### -ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ నాయక్

**కొల్చారం, జూలై 16 ప్రభాతవార్త:**

వానాకాలం సీజన్‌లో జ్వరాలు తరచూ వస్తుంటాయని, పైకి అన్ని జ్వరాలు ఒకేలా ఉన్నా డెంగ్యూ ఫీవర్ లక్షణాలు వేరుగా ఉంటాయని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన చికిత్స, జాగ్రత్తలు వేరుగా ఉంటాయని, డెంగ్యూ జ్వరం గురించి కొద్దిగా అవగాహన పెంచుకుంటే తప్పించుకోవడం సులభం అవుతుందన్నారు. దయాబెటిక్‌తో బాధపడుతున్న వారికి, వృద్ధులకు, చంటి పిల్లలకు ఇమ్యూనిటీ డిసీజ్‌లు ఉన్నవాళ్లకు డెంగ్యూతో ఎక్కువ ప్రమాదం ఉంటుందన్నారు. వీరంతా మరింత జాగ్రత్తగా ఉండాలని, పిల్లల్లో జ్వరం లేకుండానే డెంగ్యూ వస్తుందని, ఈ సీజన్‌లో పిల్లల ఆరోగ్యాన్ని ఒక కంట గమనిస్తుండాలని, నలతగా అనిపిస్తే వెంటనే రక్త పరీక్ష చేయిస్తే మంచిదని, అలాగే ఒకసారి డెంగ్యూ వచ్చిన వ్యక్తికి మళ్లీ డెంగీ వస్తే తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. డెంగ్యూ అనేది ఒక వైరల్ వ్యాధి అని, డెంగ్యూకి మూలమైన ప్లేవీ వైరస్ దోమ నుంచి శరీరంలోకి చొరబడుతుందని, డెంగ్యూ రాకుండా అడ్డుకోవాలంటే ముందుగా దోమల నుంచి తప్పించుకోవాలన్నారు.

## జెఎన్‌టియును పరిశీలించిన ఆర్‌డిఓ

**చౌటకూరు, జూలై 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎస్టీయూ క్యాంపస్‌ను మంగళవార అందోల్ ఆర్‌డిఓ పాండు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించారు క్యాంపస్ ఆవరణలోని బాలికల భోజన వసతి గృహంలోని పరిస్థితులను పరిశీలించి బాధ్యులకు పలు సూచనలు చేశారు. భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్వాహకులకు హెచ్చరించారు. విద్యార్థులు సమస్యలకు గురయితే టోల్ ఫ్రీ నంబర్ 871267 1111/ 871265 6777లను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



జేఎస్టీయూ క్యాంప్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ పాండు

# షరతులు లేకుండా పంట రుణాలను మాఫీ చేయాలి


మాట్లాడుతున్న తెలంగాణ ప్రజా శక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్

**సదాశివపేట, జూలై 16, ప్రభాతవార్త:** రైతుల పంట రుణాలను ఎలాంటి షరతులు విధించకుండా రైతులకు రుణాలను మాఫీ చేయాలని తెలంగాణ ప్రజా శక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొడ్ల వెంకట్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల ముందు ఎలాంటి షరతులు విధించకుండా ప్రతి రైతుకు 2 లక్షల పంట రుణాలను మాఫీ చేస్తామని, వెంటనే రైతులు బ్యాంకులకు చేరుకుని పంట రుణాలను అందుకోవాలని రేవంత్‌రెడ్డి ప్రోత్సాహించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హామి చేసిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వానికి షరతులు గుర్తుకురావడం ఏమిటని ప్రశ్నించారు. గత దశాబ్ద కాలంగా రాష్ట్రంలో 12లక్షల మందికి రేషన్ కార్డులు జారీ చేయలేదని, ఆ రైతులు రేషన్‌కార్డులను రుణమాఫీకి ఎలా చూపుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరికి పంట రుణాలను మాఫీ చేయకుంటే పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లి ముట్టడికి పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్, కార్యదర్శి వీరేష్, జిల్లా అధ్యక్షులు రవవి, ఇంచార్జి బ్రహ్మచారి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రషీద్, పట్టణ అధ్యక్షులు పవన్ తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న డివైఎఫ్‌ఐ నేతలు

## కొనో కార్పస్ మొక్కలను తొలగించండి

**సదాశివపేట, జూలై 16,ప్రభాతవార్త:** హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపుల, డివైడర్ పొడుగునా నాటి పెంచిన కొను కార్పస్ మొక్కలతో పర్యావరణ కాలుష్యం కల్గుతోందని, అందుకు మొక్కలను తొలగించాలని డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అనిల్ సూచించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు అనిల్ వినతి పత్రం అందించిన సందర్బంగా మాట్లాడుతూ మొక్కల నుంచి వెలువడే విషవాయువులతో చర్మ వ్యాధులు, శ్వాస సంబంధిత వ్యాధులు ప్రబలు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి మొక్కలు నాటవద్దని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా పట్టణంలో మున్సిపల్ అధికారులు అవేమి పట్టించుకోకుండా మొక్కలు నాటి పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రాణ హాని కల్గించే మొక్కలను తొలగించి వాటి స్థానంలో ఇతర పండ్ల, పూలు, ఇతర మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో డివైఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## చేక్రియల్‌లో మొక్కలు నాటిన అధికారులు


చేక్రియల్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు, గ్రామస్థులు

**చౌటకూరు, జూలై 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చేక్రియల్ గ్రామంలోని శ్రీలక్ష్మి అనంత పద్మనాభస్వామి ఆలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం అధికారులు గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్క చెట్టుగా పెరిగేలా సంరక్షించాల్సిన అవసరం ఉందని ఎంపిడిపో ఆనంద మేరి అన్నారు. కార్యక్రమంలో ఏపిఓ సంతష్, కార్యదర్శి మహమ్మద్ బషీర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఒగారాం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ : ఎంపిడిఓ


చిల్వర్‌లో మొక్కలను పంపిణీ చేస్తున్న అధికారులు

**అల్లాదుర్గం, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రతి ఇంటికి మొక్కలు పంపిణి చేస్తామని ఎంపిడిఓ శంకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో 8వేల మొక్కలను (పూల మొక్కలు గులాబి. మందార, గన్నేరు, పండ్ల మొక్కలు జామ, ఉసిరి, దానిమ్మ మునగ మొక్కలు ప్రజలకు పంపిణి చేశామన్నారు. మండలంలో 15వేల పూలు, పండ్ల మొక్కలు పంపిణికి సిద్దంగా ఉన్నాయన్నారు. ఆయా గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాల వద్ద పూలు, పండ్ల మొక్కలు పంపిణి చేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అవి చెట్లుగా పెరిగేలా చొరవ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపిఓ సుధాకర్, పంచాయితీ కార్యదర్శి లింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌ను సన్మానించిన ఎమ్మెల్యే


విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జూలై 16, ప్రభాతవార్త:** తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట ఎమ్మెల్సీ లమురు వెంకట్, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు వినోద్‌పాటిల్ ఉన్నారు.

## ప్రకటనలతో సరిపోదు..జివో ఇచ్చేవరకు పోరాటం

**సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు**

**జోగిపేట, జూలై 16, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని మంత్రి సీతక్క ప్రకటన చేసినంత మాత్రాన సరిపోదని, వెంటనే ఆమేరకు జివో విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షల్లో భాగంగా జోగిపేటలో నిర్వహిస్తున్న దీక్షలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ అందుకు విరుద్దంగా జివో 10 విడుదల చేశారని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు జివో విడుదలయ్యే వరకు తమ పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, అంగన్‌వాడీ నాయకులు పార్వతమ్మ, సైదాబీ, అనసూర్య, జయమ్మ, పుతిలిబీ, పద్మ, పార్వతి, ఆబేదాబి, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు


కందిలో 3వ వార్డు దుర్గందంగా మారిన దృశ్యం

## దుర్గంధంగా కంది 3వ వార్డు

**కంది, జూలై 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పాత చెరువు 3వ వార్డు దుర్గందభరితంగా మారింది. నాలా చెత్త చెదారంతో పిచ్చ మొక్కలతో పేరుకోవడంతో దోమలు, ఈగలు, పందులు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు అటుగుండా వెళ్లలేక, ఇండ్లలో ఉండలేక పడుతున్న పట్లు చెప్పనలవిగా ఉన్నాయి. వర్షాకాలం కావడంతో రోగాలు ఎక్కడ ప్రభలుతాయో అన్న భయంతో ప్రజలు నిత్యం జీవనం సాగిస్తున్నారు. అధికారులు స్పందించి పరిసరాలను పరిశుభ్రం చేయించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు పంటల సాగుపై ఎడిఎ అవగాహన

**మనూర్, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు నూతన్‌కుమార్ మంగళవారం పరిశీలించి అధిక దిగుబడికి తీసుకోవాల్సిన ఎరువుల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు అసిటమప్రిడ్ 0.2 మిల్లీ మందును 1 లీటరు నీటిలో లేదా థియోమిథాక్సం 0.2 గ్రామాలను 1 లీటరు నీటిలో లేదా ఫిప్రొనిల్ ఏ మంది 2 మిల్లీ లీటర్లను 1 లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్‌కుమార్, రైతులు హనుమంతు, చాకలి మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కోసం ప్రత్యేక పూజలు

**వెల్దుర్తి, జూలై 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం మధు సూదనానంద స్వామి ఆధ్వర్యంలో వర్ష పశుపత అభిషేకం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు నిండి పాడిపంటలతో రైతులు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## కనుల పండువగా కోటి జపయజ్ఞం

**సదాశివపేట, జూలై 16, ప్రభాతవార్త:** పట్టణంలోని చౌకీ మఠంలో శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ సామూహిక ఇష్టలింగార్చన మహోత్స కార్యక్రమాలు కనుల పండువగా కొనసాగుతున్నాయని అధ్యక్షులు చీలమల్లు అన్నారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు శ్రీకాశీ జ్ఞాన సింహాసనాధీశ్వర 1008 డాక్టర్ చంద్రశేఖర్ శివచార్య మహాస్వాములు ధార్మిక సందేశాత్మక ప్రవచనాలు చేస్తున్నారు. లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం సత్ఫలితాలను ఇస్తుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ బావి పీఠాదిపతి డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహరాజ్, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు గోడగామ శ్రీశైలం, కోశాధికారి పులు మామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బసవరాజ్, మహిళా గౌరవ సభ్యులు, సమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**-మహాస్వామిని దర్శించుకున్న వీరశైవ జిల్లా ప్రధాన కార్యదర్శి**

పట్టణంలోని చౌకీ మఠంలో కొనసాగుతున్న సామూహిక ఇష్టలింగార్చన, శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ పూజా కార్యక్రమంలో వీరశైవ జిల్లా సమాజం ప్రధాన కార్యదర్శి అన్నిశెట్టి జయప్రకాష్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.


భక్తులకు ప్రవచనాలు చేస్తున్న జగద్గురువు డాక్టర్ చంద్రశేఖర్ శివచార్య

## హనుమాన్ దేవాలయానికి ఎల్‌ఈడి లైట్ల వితరణ

**అక్కన్నపేట, జూలై 16,ప్రభాతవార్త :** మండలంలోని మోత్కులపల్లి పెద్ద తండా గ్రామ పంచాయతీ పరిధిలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో లైట్లు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్ మంగళవారం రోజున ఎల్‌ఈడి లైట్లను వితరణగా అందజేశారు.గ్రామస్థులు అడిగిన వెంటనే లైట్లు ఇప్పించిన హెడ్‌కానిస్టేబుల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అందజేసిన ఈ ఎల్‌ఈడి లైట్లను ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాంబాబునాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గుగులోతు తిరుపతినాయక్,న్యాయవాది శివరాజ్‌తో పాటు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జోమిలాల్ తదితరులు ప్రారంభించారు.

## రైతులకు రుణమాఫీ ఆంక్షలు లేకుండా చేయాలి

**-మాజీ జడ్‌పిటిసి పబ్బా మహేష్‌గుప్త**

**శివ్వంపేట, జూలై 16 ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఏక కాలంలో రుణమాఫీ చేయాలని మాజీ జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే డిసెంబర్ 9వ తేదీన 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 8 నెలలు గడిచినా రుణమాఫీ చేయకుండా రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అర్హులైన రైతులందరికీ ఏకకాలంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేకుండా వ్యవసాయ రుణం పొందినవారు అర్హులు కారా అని ప్రశ్నించారు. రేషన్ కార్డు నిబంధనలు పెట్టి చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం 8 నెలలు గడిచిన కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడమే కాకా, రుణమాఫీ కోసం రేషన్ కార్డు లింక్ చేయడంతో చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపిడివో విఘ్నేశ్వర్


నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో విఘ్నేశ్వర్

**వెల్దుర్తి, జూలై 16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలోని నర్సరీలను ఎంపీడీవో విఘ్నేశ్వర్, ఏపీవో రాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వెల్దుర్తిలో మండలంలో మొత్తం 30 నర్సరీలు ఉన్నాయని, 2 లక్షల 50 వేల మొక్కలు ఉత్పత్తి అవుతున్నాయని తెలిపారు. మాసాయిపేట నర్సరీలో 90 వేల మొక్కలు ఉన్నాయని, వెల్దుర్తి మండలానికి వన మహోత్సవంలో 1 లక్షా 50 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, అందుకోసం నర్సరీలను పరిశీలించి వన మహోత్సవ కార్యక్రమం కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## వెల్దుర్తిలో మొక్కలు పంపిణీ

**వెల్దుర్తి, జూలై 16 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో గ్రామ పంచాయితీ ఈవో బలరాంరెడ్డి మంగళవారం ఉపాధి హామీ కూలీలకు, రైతులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంపిణీ చేసిన మొక్కలను తప్పకుండా నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. వెల్దుర్తి నర్సరీలో 16 వేల మొక్కలు ఉన్నాయని, గత సంవత్సరానికి సంబంధించిన 6 వేల మొక్కలు, ఈ సంవత్సరానికి సంబంధించిన 10 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇందులో గోరింక, గులాబీ, మల్లె, నిమ్మ వంటి మొక్కలతో పాటు పలు రకాల మొక్కలు ఉన్నాయని తెలిపారు. ఇండ్ల వద్ద, పొలాల్లో మొక్కలను నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, రైతులు హరిబాబు, రమేష్, వెంకటేష్, మహిపాల్ తదితరులు ఉన్నారు.

## రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రమాణికం తీసుకోవద్దు

**పాపన్నపేట, జూలై 16, ప్రభాతవార్త:** రైతు రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డును ప్రమాణికంగా తీసుకోవడం సరికాదని, అనేక మంది రైతుల వద్ద రేషన్‌కార్డులు లేవని మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్ అన్నారు. రేషన్ కార్డు ప్రమాణాన్ని ప్రభుత్వం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేయాలన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావులు రుణమాఫీకి ఎలాంటి ప్రమాణికలు పెట్టలేదని గుర్తు చేశారు. రేషన్ కార్డు ప్రమాణికంగా పెడితే వేలాది మంది రైతులు అన్యాయానికి గురవుతారన్నారు. ఒక కుటుంబంలో కుమారుడికి చిన్న పాటి ప్రభుత్వ ఉద్యోగం ఉంటే ఆ కుటుంబ సభ్యులకు రుణమాఫీ అయ్యే అవకాశం ఉండదని విచారం వ్యక్తం చేశారు. రైతులందరికి పంట రుణాలను మాఫీ చేసి చేసిన హామిని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సూచించారు.


ఎస్ఐ వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:** సిర్గాపూర్ పోలీసు ఠాణా ఎసైగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్‌రెడ్డిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకరిస్తామని కాంగ్రెస్ నాయకులు మనీస్ పాటిల్, మధులు ఎస్ఐకి హామి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎస్ఐ నాయకులకు సూచించారు.

**మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు...**

**సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:** మద్యం తాగి వాహనాలను తోలితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణఖేడ్ రోడ్డులో వాహనాలను తనిఖీ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు ఊసలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సురెన్స్, ఆర్‌సి, పొల్యూషన్ తదితర) అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పత్రాలు అందుబాటులో లేకుంటే వాహనాన్ని సీజ్ చేస్తామని ఎస్ఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు.

## వరి రైతులకు ఎడిఎ సూచనలు

**సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని కడ్పల్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను, వరి నారుమడులను, పంట పొలాలను నారాయణఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్ మంగళవారం ఏఈఓ భార్గవ్ చారి ఆధ్వర్యంలో పరిశీలించారు. రైతులు వరి నారిమడులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, నాట్లు వేసే విధానంపై, కలుపు మందులు వాడే మోతాదులపై రైతులకు సూచనలు చేశారు. వరి పంటలో మొదటి, 3వ దశలో ఎకరానికి 20 కిలోల చొప్పున పొటాష్ వేయాలని, ఫలితంగా మొక్కకు వ్యాధులు తట్టుకునే శక్తి పెరుగుతుందని, దీంతో పంట దిగుబడి అధికంగా వస్తుందంటూ రైతులకు వివరించారు.

## గుంట భూములను రిజిస్ట్రేషన్ చేయండి

**సిర్గాపూర్, జూలై 16, ప్రభాతవార్త:** చిన్న రైతులు అవసరాల నిమిత్తం గుంటలలో భూములు అమ్ముకోవాల్సి ఉంటుందని, అందుకు గుంట భూముకు సైతం రిజిస్ట్రేషన్‌లు జరిగేలా తహసీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు మండలంలోని ఉజలంపాడ్ గ్రామానికి చెందిన అరుణ్‌రాజ్ శేరికర్ మంగళవారం ఆర్‌డిఓకు వినతి చేశారు. మండళవారం నారాయణఖేడ్ పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో అరుణ్‌రాజ్ శేరికర్ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్బంగా అరుణ్‌రాజ్ శేరికర్ మాట్లాడుతూ గుంటలలో భూములు అమ్ముకుంటున్న రైతులకు సంబంధించి తహసీల్దార్‌లు రిజిస్ట్రేషన్ చేయడం లేదని, ఫలితంగా చిన్న రైతులు అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. చిన్న రైతులను దృష్టిలో పెట్టుకుని గుంటలలో సైతం రిజిస్ట్రేషన్‌లు చేసేలా అదేశాలు జారీ చేయాలని వినతి చేశారు. గుంటలలో భూములను రిజిస్ట్రేసన్ చేయకుంటే బాధిత రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయాల్సి వస్తుందని ఆరుణ్‌రాజ్ శేరికర్ పేర్కొన్నారు.

## రైతులకు పంటల సాగుపై అవగాహన

**పుల్కల్, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని గొంగ్లూర్ గ్రామంలో రైతులకు ఏరువాక కేంద్రం సమన్వయకర్త రాహుల్ విశ్వకర్మ పంటల సాగుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వరి పంట సాగులో తగు సూచనలు రైతులకు వివరించారు. వరి నారుమడి దశలో ఉందని, అందుకు ప్రధాన పొలంలో పంట నాటే ముందు కార్బోఫ్యురాన్ 3 గ్రాముల గుళికలు ఎకరాకు సరిపడ నారు మడిలో 8వందల గ్రామాలు వేసుకోవాలని, ఫలితంగా కాండం తొలిచే పురుగు నివారించ బుడుతుందని సూచించారు. కలుపు నివారణకు వరిలో నారుమడిలో 12 రోజుల లోపు క్లించర్ (సైహలోపాస్-పి-బ్యూటైల్) 0.5 మిల్లీ లీటర్లను నాటు వేసిన 5 రోజులకకి లొండాక్సను వినియోగించాలన్నారు. 15 నుంచి 20 రోజులలో నామినిగోల్డ్ 100 మిల్లీ లీటర్లు ఎకరా భూమిలో వేసుకోవాలన్నారు.

## టిబిపై కార్మికులకు అవగాహన

**సంగారెడ్డి టౌన్, జూలై 16, ప్రభాతవార్త:** ఆయా పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు మంగళవారం పట్టణంలోని అరోమా రెస్టారెంట్‌లో టీబీ వ్యాధిపై జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ డి ప్రశాంత్ కుమార్ అవగాహన కల్పించారు. ఐయాం ఫర్ టీబీ ప్రాజెక్టులో భాగంగా టీబీ అలర్ట్ ఇండియా వారు నిర్వహించిన సమావేశంలో ప్రశాంత్‌కుమార్ పాల్గొని కార్మికులకు వ్యాధిపట్ల అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరు ప్రతి పరిశ్రమలో టీబీ కార్యాక్రమాలు నిర్వహించాలని ఆదేశించామన్నారు. టీబీ నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్‌టిఈసి, టీబీ అలెర్ట్ ఇండియా సంస్థను అభినందించారు. టీబీ నివారణ అధికారి డాక్టర్ జి రాజేశ్వరి మాట్లాడుతూ పరిశ్రమల్లో పని చేస్తున్న ప్రతి కార్మికుడు ఒక చోట ఉండి పనిచేయడం మూలంగా టీబీ ఒకరి నుంచి ఒకరికి సోకే ప్రమాదం ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరు ఎన్‌టిఈపి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీబీ సోకిన వారిని పనిలో నుంచి తీసేయాల్సిన అవసరం లేదని, వ్యాధి నయం అయ్యేందుకు తగు జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీబీ అలర్ట్ ప్రాజెక్టు సిబ్బంది పిపరస పురుషోత్తం, పి.కృష్ణ, జె.శ్రీకాంత్, ఎన్‌టిఈపి సిబ్బంది చెన్నయ్య, శ్రీనివాస్, దేవేందర్, నర్సిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మనూర్, జూలై 16, ప్రభాతవార్త:** మనూర్ పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌ను మంగళవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ సహకారం ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, నాయకులు పండరి రావు, ఎల్గోయి మాజీ సర్పంచ్ జగదీష్‌రెడ్డి, నాగేందర్, సంగమేశ్వర్ పాటిల్, సునీల్‌లు హామి చేశారు.


ఎస్ఐని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న**


మురుగు కాలువలో స్ప్రే చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్, జూలై 16,ప్రభాతవార్త**

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్ పున్న లావణ్యసది ఆధ్వర్యంలో పరిశుభ్రత పాటించండి రోగాలను తరలిమికొట్టండి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న చెత్త విభజన, తడి, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డులో ఇంటింటికి తిరుగుతూ వాటర్ ట్యాంకులతో పాటు ఇండ్ల బయట ఉన్న పాడుబడ్డ వస్తూలలో ఎక్కువ రోజులుగా నిల్వ ఉన్న నీటిని తొలగించారు.నేతాజీ నగర్‌లో నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో స్ప్రే చేయడంతో పాటు బ్లీచింగ్ ఫౌడర్ చల్లించారు.ప్రతీ ఇంట్లో ప్రజలు నీరు ఎక్కువ నిల్వ ఉండకుండా చూసుకోవాలని,నీరునిల్వ ఉంటే జరిగే జరిగే అనర్థాలను వివరించారు.అంతే కాకుండా ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నటాలన్నారు.తద్వారనే వచ్చే తరాలకు స్వచ్ఛమైన గాలి అంది ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం కాలుష్యం ఎక్కువగా ఉందని ఈ కాలుష్యాన్ని మొక్కల పెంపకం ద్వార మాత్రమే నివారించవచ్చని గుర్తుచేశారు. ఇప్పుడున్న పరిస్థితిలో మొక్కలు నాటకుంటే సహజంగా దొరికే గాలిని కొనుక్కోవాల్సిన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉందన్నారు. అలాంటి పరిస్థితులు రాకముందే ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కనైనా నాటి దానిని కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, కౌన్సిలర్ కొంకటి నళిని రవి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బాల ఎల్లం,వన మహోత్సవ ఇన్స్‌పెక్టర్ జాలిగం శంకర్,ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న కారు.. దంపతులకు గాయాలు

**చౌటకూరు, జూలై 16, ప్రభాతవార్త:** మండలంలోని శివంపేట గ్రామ శివారులో నాందేడ్ అకోలా జాతీయ రహదారిపై అటుగా వెళుతున్న ఆటోను వెనుకాల నుంచి కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు (దంపతులు) గాయాలకు గురైన సంఘటన మంగళవారం జరిగింది. సంగారెడ్డి నుంచి జోగిపేట వైపు ప్రయాణీకులతో వెళుతున్న ఆటోను వెనకనుంచి వచ్చిన కారు ఢీకొనడంతో రెండు వాహనాలు పల్టీ కొట్టాయి. ఆటోలో ప్రయాణిస్తున్న మండలంలోని మిన్పూర్ గ్రామానికి చెందిన దంపతులకు గాయాలయ్యాయి. కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పుల్కల్ పోలీసులు పేర్కొన్నారు.


కారు ఢీకొని బోల్తాపడిన ఆటో